ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 25.11.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ తన భవిష్యత్ వృద్ధిలో సహకార సంఘా లు కీలక పాత్ర పోషిస్తా యని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
2. ఒక నిర్దిష్ట వ్యాపార వర్గం పై లంచం ఆరోపణలు , ఇతర సమస్యలపై విపక్షాలు గందరగోళం సృష్టించడంతో పార్లమెంటు ఉభయ సభలు మొదటి రోజు రేపటికి వాయిదా పడ్డాయి.
3. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రేపటి నుంచి ఏడాది పొడవునా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.
4. ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మొదటి క్రికెట్ టెస్టు మ్యాచ్లో ఆస్ట్రేలియాపై భారత్ 295 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సాధించింది.

**REV EVE PM - COOPERATIVE CONFERENCE**

భారతదేశ భవిష్యత్ వృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తా యని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఐసిఎ గ్లోబల్ సహకార సదస్సును ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మోదీ... సహకార సంఘాలు కేవలం నమూనా మాత్రమే కాదని , భారతదేశ సంస్కృతికి పునాది అని అన్నారు. భారతదేశంలో సహకార సంఘాలు ఒక ఆలోచన నుండి ఒక ఉద్యమంగా , ఒక ఉద్యమం నుండి విప్లవంగా , ఒక విప్లవం నుండి సాధికారత దిశగా అభివృద్ధి చెందాయని వివరించారు. భారత్ సహకారం ద్వారా శ్రేయస్సు ను సాధిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా , అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025పై స్మారక స్టాంప్‌ను మోదీ విడుదల చేశారు. భూటాన్ ప్రధాన మంత్రి దాషో

షెరింగ్ తోబ్ గే, ఫిజీ ఉప ప్రధా నమంత్రి మనోవా కమికామికా , హోం మంత్రి అమిత్ షా , తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

NSD

**PAR-ADJOURNED**

ఒక నిర్దిష్ట వ్యాపార వర్గం పై లంచం ఆరోపణలు , ఇతర సమస్యలపై విపక్షాలు గందరగోళం సృష్టించడంతో పార్లమెంటు ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి. శీతాకాల సమావేశాల మొదటి రోజు రాజ్యసభ మొదటి వాయిదా తర్వాత ఉదయం 11 గంటల 45 నిమిషాలకు తిరిగి సమావేశమైనప్పుడు, చైర్మన్ జగదీప్ ధంఖర్ సభను సజావుగా నిర్వహిం చడానికి సహకరించాలని విపక్ష సభ్యులను కోరారు. అయినా ప్రయోజనం లేకపోవడంతో సభను రేపటికి వాయిదా వేశారు. అంతకుముందు, ఉదయం సభ సమావేశమైనప్పుడు, ఒక ప్రముఖ వ్యాపార సంస్థపై వచ్చిన లంచం ఆరోపణలు, మణిపూర్ హింస, తదితర అంశాలపై ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసులను చైర్మన్ తిరస్కరించారు. గతంలో చైర్మన్ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా నోటీసులు లేవని చైర్మన్ వారికి తెలిపారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ సెషన్ జరుగుతోందని , ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అత్యున్నత ప్రమాణాలను ఆచరించాలని ఆయన సభ్యులను కోరారు. వ్యాపార గ్రూపుపై వచ్చిన లంచం ఆరోపణలపై ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడేందుకు ప్రయత్నించారు , కానీ కానీ స్పీకర్ అనుమతించలేదు. దీంతో కాంగ్రెస్ , వామపక్షం, డీఎంకే, ఆర్జేడీ, ఆప్ తదితర పార్టీల సభ్యులు సభలో గందరగోళం సృష్టించడంతో సభ 11 గంటల 45 నిమిషాల వరకు వాయిదా పడింది. కాగా, లోక్‌సభలో, మొదటి వాయిదా తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సభ మళ్లీ సమావేశమైనప్పుడు , కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డిఎంకె, తదితర పార్టీల సభ్యులు ఒక నిర్దిష్ట వ్యాపార వర్గంపై చేసిన లంచం ఆరోపణలతో పాటు ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో హింస అంశాల ను ప్రస్తావించారు. దీంతో ఏర్పడిన గందరగోళం మధ్య , సభాపతి సభను రేపటికి వాయిదా వేశారు. అంతకుముందు, లోక్ సభ

ఈరోజు మొదటి రోజు సమావేశం లో ఇటీవల మరణించిన ఇద్దరు సిట్టింగ్ సభ్యులు వసంతరావు చవాన్, షేక్ నూరుల్ ఇస్లామ్‌లకు నివాళులు అర్పించారు.

NSD

**CM:**

ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ , అతని మేనల్లుడు సాగర్‌తో సహా పలువురిపై మోసం, లంచం ఆరోపణలపై అమెరికా కోర్టు అభియోగాలు మోపిన దరిమిలా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీకి అదానీ ఫౌండేషన్ హామీ ఇచ్చిన 100 కోట్లను అంగీకరించబోమని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ పారిశ్రామిక గ్రూప్ నుండి నిధులను స్వీకరించరాదని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అదానీ ఫౌండేషన్ చైర్‌పర్సన్‌కు లేఖను పంపింది. ఈరోజు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడు తూ... స్కిల్ యూనివర్సిటీ ప్రాజెక్ట్ కోసం అదానీ గ్రూప్ ఇవ్వనున్న 100 కోట్ల రూపాయల విరాళాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించబోదని స్పష్టం చేశారు. తెలంగాణలో కీలకమైన అభివృద్ధి ప్రాజెక్టు అయిన స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం అదానీ గ్రూప్ సహకారం లేకుండానే కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయాలలో పారదర్శకతను కొనసాగించడానికి , వివాదాలకు దూరంగా ఉండటానికి ప్రభుత్వం నిబద్ధత తో పనిచేస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

**SDP**

## DAY

భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రేపటి నుంచి ఏడాది పొడవునా ఉత్సవాలను నిర్వహి స్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఏడాది పొడవునా ఈ ఉత్సవాలు 2025 నవంబర్ 26 వరకు కొనసాగుతాయి. నవంబర్ 26, 1949 న, భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించ గా, ఇది జనవరి 26, 1950 నుండి అమలులోకి వచ్చింది. పార్లమెంటు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది

ముర్ము ప్రసంగిస్తారని , రేపు సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో భారీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు న్యూఢిల్లీలో తెలిపారు. ఇది కేవలం పార్లమెంటు వేడుక కాదని , యావత్ దేశానికి సంబంధించిన వేడుక అని అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొనాలని రిజిజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "హమారా సంవిధాన్ , హమారా స్వాభిమాన్" అనే ట్యాగ్‌లైన్‌తో వేడుకలు నిర్వహిస్తున్నారు.

NSD

**NAVY CHETNA:**

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలోని ఆకాశవాణి ప్రాంగణంలో ఉన్న రంగ్ భవన్‌లో నయీ చేతన 3.0 ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామీణ కార్యక్రమాల ద్వారా మహిళలపై హింసకు వ్యతిరేకంగా చేపట్టే కార్యక్రమాలకు మరింత ఊతం ఇవ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ సంవత్సరం చేపట్టిన ప్రచారానికి ఏక్ సాథ్, ఏక్ ఆవాజ్, హింసా కే ఖిలాఫ్ అనే నినాదాం ఖరారు చేసినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. డిసెంబర్ 23న ఈ ప్రచారం ముగియనుంది.

**NSD**

## MILK DAY

మన దేశంలో శ్వేత విప్లవ పితామహుడు డాక్టర్ వర్గీస్ కురియన్ 103వ జయంతిని పురస్కరించుకుని రేపు న్యూఢిల్లీలో జాతీయ క్షీర దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక, పాడిపరిశ్రమ రంగంలో అత్యున్నత జాతీయ అవార్డులలో ఒకటైన ప్రతిష్టాత్మక జాతీయ గోపాల్ రత్న అవార్డులను కేంద్ర మత్స్య , పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రదానం చేయనున్నారు.

**NSD**

## REV. FINAL DAY CRICKET - IND VS AUS

ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మొదటి క్రికెట్ టెస్టు మ్యాచ్లో భారత్ - ఆస్ట్రేలియాపై 295 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా , మహ్మద్ సిరాజ్ ఇద్దరు చెరో మూడు వికెట్లు పడగొట్టారు . బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లి అజేయ శతకం, యశస్వి జైస్వాల్ 161 పరుగులు చేయడంతో భారత్ ఆతిథ్య జట్టుకు 534 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. చివరి రోజు రెండో ఇన్నింగ్స్ ను ప్రారంభించిన ఆస్ట్రేలియా 238 పరుగులకు ఆలౌటైంది . ఆస్ట్రేలియా తరఫున ట్రావిస్ హెడ్ 89 పరుగులు చేయగా, మిచెల్ మార్ష్ 47 పరుగులు , అలెక్స్ కారీ 36 పరుగులు చేశా రు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా కెప్టెన్ బుమ్రా ఎంపికయ్యా రు. ఈ విజయంతో భారత్ 61.11 శాతం పాయింట్లతో ICC వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది . 57.69 శాతం పాయింట్లతో ఆస్ట్రేలియా రెండవ స్థానానికి పడిపోయిం ది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. రెండో టెస్టు డిసెంబర్ 6న అడిలైడ్ ఓవల్‌లో ప్రారంభం అవుతుంది.

NSD

**GAURAV EP-I 25.11.2024**

**REV EVE PM - COOPERATIVE CONFERENCE**

**Prime Minister Narendra Modi today underlined that India sees a huge role for cooperatives in its future growth. Inaugurating the ICA Global Cooperative Conference at Bharat Mandapam in New Delhi, Mr. Modi said that cooperatives are the foundation of India’s culture, not just a model. He pointed out that cooperatives in India have evolved from an idea to a movement, from a movement to a revolution, and from a revolution to empowerment. He added that India is following the mantra of prosperity through cooperation. On the occasion, Mr. Modi launched a commemorative stamp on the International Year of Cooperatives 2025. The Prime Minister of Bhutan, Dasho**